# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 14.08.2025 | 24 క్యారెట్లు 10,134.00 | కిలో వెండి 1,24,900 | 25 °C | సంపుటి:3 | సంచిక:227

www.vishalabharati.com


## దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు



- బీఆర్కే భవన్‌లో ఎంపీ రఘునందన్ రావు విలేకర్లతో మాట్లాడారు
- దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం తమకు లేదని అన్నారు
- అందుకే ప్రత్యేక సమగ్ర సవరణ చేపడుతున్నామన్నారు
- తెలంగాణలో సైతం జరపాలని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు
- దొంగ ఓట్లను ఎలా ఏరిపారేయాలో రాహుల్ గాంధీనే చెప్పాలన్నారు
- ఓటర్ల జాబితాను ఒక సారి పరిశీలించి రివిజన్ చేయాలని అభిప్రాయపడ్డారు

2 లో



## తెలంగాణ అంతటా నీళ్లే..

# దాచు.. వాడు..కోలేరు..!

- రాష్ట్రంలో కనీవినీ ఎరుగని స్థాయిలో భారీగా వర్షాలు పడుతున్నాయి
- ఈ నెల 15 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది
- హైదరాబాద్‌లో పలు ప్రాంతాలు వర్షాలతో రోడ్లే నదుల్లా మారాయి
- కనుక ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లు తప్పడం లేదు
- అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చెప్పారు
- ఏటా ఇన్ని నీళ్ళు సముద్రంలో వృధాగా కలిసిపోతున్నాయి
- నీటిని సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు తరలించాలనుకున్నారు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని స్థాయిలో భారీగా వర్షాలు పడుతున్నాయి. ఈ నెల 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో పలు ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో రోడ్లపై నీళ్ళు నదుల్లా ప్రవహిస్తున్నాయి. కనుక ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లు తప్పడం లేదు. కనుక అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావద్దని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక తెలంగాణలో పలు జిల్లాలలో రాబోయే మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తూ ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేసింది.

2 లో



## కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల

# పదవులు రద్దు

- ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు ఇచ్చింది
- కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ సుప్రీం తీర్పు
- తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకు లోబడి ఉంటుందని వెల్లడించింది
- బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ న్యాయ స్థానం ఆదేశించారు
- దీని పైన హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో సుదీర్ఘ విచారణ జరిగింది
- ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల నియామకంపై సుప్రీంకోర్టు స్టే విధించింది. 2023లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా తమ నామినేషన్లను అప్పటి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలు తొలుత హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ నామినేట్ చేసింది. అయితే 2024 మార్చిలో తెలంగాణ హైకోర్టు... గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ పదవులకు దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను తిరస్కరించిన తమిళిసై సౌందరరాజన్ ఉత్తర్వును రద్దు చేసింది. అలాగే ఆ రెండు ఎమ్మెల్సీ

మిగతా 2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో: పొరుగు రాష్ట్రం ఏపీలో సెమీకండక్టర్ తయారీ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. రూ.4600 కోట్ల వ్యయంతో ఏపీ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలలో సెమీకండక్టర్ల తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పీఎం మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో నిర్ణయించారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్‌లో భాగంగా ఇండియాలో మరో నాలుగు సెమీకండక్టర్ ప్రాజెక్టులు చేపట్టాలనే

.. మిగతా 2 లో

## తెలంగాణాను కాదని

# ఏపీకి ప్రాజెక్టా..?

- ఏపీలో సెమీకండక్టర్ తయారీ యూనిట్ ఏర్పాటు
- కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది
- రూ.4600 కోట్ల వ్యయంతో ఏపీ, పంజాబ్, ఒడిశాలలో యూనిట్లు
- మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయించారు
- కేంద్రం నిర్ణయంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఫైరయ్యారు
- తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని ట్వీట్ చేశారు
- ఎకరం భూమి కూడా కేటాయించని ఏపీకి ఎలా కేటాయిస్తారన్నారు

## బీజేపీ కల్లు దుకాణం దగ్గరి అన్నదమ్ములు...

# జగన్..చంద్రబాబు

- రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కోరారు
- కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారు
- రాహుల్ గాంధీ అడుగుతున్న ప్రశ్నలపై ఎంక్వైరీ చేయడం లేదన్నారు
- అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉండకూడదు అనేది బిజెపి కుట్ర అన్నారు
- ఏపీకి బిజెపి తండ్రి, జగన్ చంద్రబాబు కొడుకులని జగ్గారెడ్డి విమర్శించారు
- కాంగ్రెస్ లో కోమటిరెడ్డి సోదరులు దమ్మున్న వాళ్ళేనన్నారు




విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ ప్రజలంతా బీజేపీ పార్టీ ఓట్ల చోరీ విషయంలో ఎన్నికల కమిషన్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కోరారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని, రాహుల్ గాంధీ అడుగుతున్న ప్రశ్నలపై ఎంక్వైరీ చేయడం లేదని

.. మిగతా 2 లో




## బీరు తాగడంలో తెలంగాణ

# దేశంలోనే నెం. 1

- మద్యం వినియోగంలో దేశంలోనే తొలి స్థానంలో తెలంగాణ
- బీరు తాగడంలో రూరల్ తెలంగాణ దేశంలోనే మొదటి స్థానం
- ఇక సిగరెట్లు తాగే విషయంలో 5వ స్థానంలో నిలిచింది
- ఈ సమాచారాన్ని ఎన్ఐపిఎఫ్‌పి సంస్థ తాజాగా రిలీజ్ చేసింది
- మద్యం కోసం రూ.3,061 ఖర్చు చేస్తున్నట్లు సర్వే పేర్కొంది
- మత్తు పదార్థాల వినియోగంలోనూ తెలంగాణ దేశంలోనే టాప్

2 లో



- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాఅసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు
- ఆగస్టు 15న మాంసం దుకాణాలు మూసివేయడాన్ని విమర్శించారు
- నిర్లక్ష్యపూరిత, రాజ్యాంగ విరుద్ధమైనదిగా ఒవైసీ అభివర్ణించారు
- మున్సిపల్ కార్పొరేషన్లు జారీ చేసిన ఉత్తర్వులను విమర్శించారు
- మాంసం తినడానికి, స్వాతంత్ర దినోత్సవానికి మధ్య సంబంధం ఏమిటి
- తెలంగాణ రాష్ట్రంలో 99 శాతం మంది మాంసం తింటారు

## ఆగస్టు 15 నాడు మాంసం తింటే ఏమవుతుంది: అసదుద్దీన్ ఒవైసీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా AIMIM అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్టు 15న మాంసం దుకాణాలు, కబేళాలు మూసివేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ అధికారులు తీసుకున్న ఈ చర్యను నిర్లక్ష్యపూరిత, రాజ్యాంగ విరుద్ధమైనదిగా ఒవైసీ అభివర్ణించారు. హైదరాబాద్ ఎంపీ బుధవారం (ఆగస్టు 13, 2025) నాడు

.. మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
14.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఘనంగా గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ జన్మదిన వేడుక



**తిరుమలగిరి, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ జన్మదిన వేడుకలలో ఆర్ జే ఫౌండేషన్ లో అనాధ ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం చేశారు. తిరుమలగిరి మండలంలోని వారి మిత్రులు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలలో శ్రీనివాస్, జలగం వేణు, చిర్రబోయిన సోమరాజు,మడిపల్లిఅశోక్, లింగన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అంతటా నీళ్లే.. దాచుకోలేరు, వాడుకోలేరు..!

ఈ భారీ వర్షాల కారణంగా తెలంగాణలో వాగులు, వంకలు, నదులు, ఉప నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కేవలం 10-15 రోజుల వ్యవధిలోనే నాగార్జున సాగర్ రిజర్వాయర్ వరుసగా రెండోసారి నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. తెలంగాణలో మిగిలిన రిజర్వాయర్ల పరిస్థితి కూడా ఇంచుమించు ఇలాగే ఉంది. కనుక అన్ని రిజర్వాయర్ల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కేసీఆర్ ఎంతో గొప్పగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీలో మూడు పిల్లర్లు క్రుంగిపోయిన సంగతి తెలిసిందే. కనుక దానిలో నీటిని నిలువ చేస్తే బ్యారేజ్ మొత్తం కొట్టుకుపోతుందని, దిగువన 40-50 గ్రామాలు నీట మునుగుతాయని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చెప్పారు.

అందుకే దానిలోకి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు వదిలేస్తున్నారు. అంటే గట్టిగా వర్షాలు పడితే తెలంగాణలో నీటిని నిలువ చేసుకోవడం అసాధ్యం. హైదరాబాద్‌తో సహా పలు జిల్లాలు నీట మునుగుతాయి. కనుక తప్పనిసరిగా గేట్లు ఎత్తి నీటిని దిగువన ఆంధ్రాకు విడుదల చేయక తప్పదన్న మాట! ఆ నీటిని సిఎం చంద్రబాబు నాయుడు బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమకు తరలించాలనుకుంటే, తెలంగాణకు అన్యాయం జరిగిపోతోందంటూ బీఆర్ఎస్ పార్టీ ఎంతగా గొడవ పెట్టిందో అందరూ చూశారు. ఇంకా కాగితాల మీద ఉన్న బనకచర్ల పేరుతో చంద్రబాబు నాయుడుని ఎంతఃగా విమర్శించిందో అందరూ విన్నారు.



"ఏటా ఇన్ని నీళ్ళు సముద్రంలో వృధాగా కలిసిపోతే మీకు ఏం లాభం? ఆ నీటిని మేము నీటి కోసం అల్లాడుతున్న మా రాయలసీమ జిల్లాలకు వాడుకుంటే మీకేంటి నష్టం? ఏవిదంగా నష్టం?" చెప్పాలని సీఎం చంద్రబాబు నాయుడు ప్రశ్నిస్తే, హరీష్ రావు సూటిగా సమాధానం చెప్పనేలేదు. ఎంతసేపు బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరిగిపోతుందని తెలంగాణ ప్రజలను రెచ్చగొడుతుంటారే తప్ప ఏవిదంగా నష్టమో వివరించరు! నదీ జలాల వినియోగించుకోవడం గురించి మాట్లాడమంటే, చంద్రబాబు నాయుడు-రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలు రాజకీయాలు చేస్తుంటారు. ఇంత నీరు తెలంగాణ రాష్ట్రాన్ని ముంచెత్తుతుంటే ఆపసోపాలు పడుతూ, కళ్ళ ముందు ప్రవహిస్తున్న ఇంత నీటిని దాచుకోలేక, వాడుకోలేక దిగువకు వదిలేస్తూ మళ్లీ ఈ నీళ్ళ రాజకీయాలు అవసరమా బీఆర్ఎస్ పార్టీకి?

# బీజేపీ కల్లు దుకాణం.. జగన్, బాబు అన్నదమ్ములు!

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఆరోపించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉండకూడదు అనేది బిజెపి కుట్ర అన్నారు.

విజయవాడలోని ఆంధ్రరత్నభవన్ లో జరిగిన ప్రెస్ మీట్లో మాట్లాడిన జగ్గారెడ్డి.. రాహుల్ గాంధీకి ప్రధాని పదవి కొత్త కాదని, ఆ ప్రధాని పోస్టు పుట్టిందే వాళ్లింట్లో అన్నారు. ఈసీ ని రాహుల్ గాంధీ ప్రశ్నించారని, ఆయన కుటుంబం మీద బీజేపీ కక్ష సాధిస్తోందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల ద్వారా దొంగ ఓట్లు తయారు చేశారని, ఎలక్షన్ కమీషన్ కూడా ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ రీడర్ అని చెప్పక తప్పడం లేదని జగ్గారెడ్డి విమర్శించారు. పాకిస్తాన్ లాంటి విధానాలు అమలు చేయాలనే కుట్ర బిజెపి చేస్తోందన్నారు. ఏపీకి బిజెపి తండ్రి, జగన్ చంద్రబాబు కొడుకులని జగ్గారెడ్డి విమర్శించారు. ఏపీ పాలిటిక్స్ కల్లుదుకాణం దగ్గర కూచునే అన్నదమ్ముల్లా ఉంటుందని, బీజేపీ ఆ కల్లు దుకాణమని, అన్నదమ్ములు చంద్రబాబు, జగన్ అని సెటైర్లు వేశారు. రాష్ట్ర విభజనకు లెటర్లు ఇచ్చింది చంద్రబాబు, జగన్ అన్నారు. తమ కాంగ్రెస్ లో అందరూ దమ్మున్నోళ్ళమే అన్నారు. కోమటిరెడ్డి సోదరులు దమ్మున్న వాళ్ళేనన్నారు. చంద్రబాబు, జగన్ ఇద్దరూ బానిసలు అన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని, దేశ ప్రజల స్వేచ్ఛను అణగదొక్కే కుట్ర చేస్తున్నాయని జగ్గారెడ్డి విమర్శించారు. ప్రతీ ఒక్కరికీ ఓటు ద్వారా స్వతంత్రం, స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందని, ఎవ్వరూ ఊహించని విధంగా మూడోసారి మోదీ ప్రధాని అయ్యాక పలు అనుమానాలు వచ్చాయన్నారు. మోదీ ప్రధాని అవడానికి కారణమైన నలభైకి పైగా ఎంపీల ఓట్లు బోగస్ అని అనుమానం అన్నారు. అది నిజమా అబద్ధమా చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల కమీషన్ దే అన్నారు.

భద్రతగా భావించే ఎలక్షన్ కమీషన్ తప్పు దారి పట్టిందని,మారు మూల గ్రామాలలో, కనిపించని ప్రాంతాలలో దొంగ ఓట్లను నమోదు చేయించి గెలుపుకు ప్రణాళిక చేసారని జగ్గారెడ్డి ఆరోపించారు. దొంగ ఓట్ల ద్వారా అధికారం లోకి వచ్చారని, ముప్ఫై, నలభై ఏళ్ళ నుంచీ ఇది జరుగుతోందని అనుమానమన్నారు. వ్యూహాత్మకంగా బిజెపి చేస్తున్న ప్రయత్నం అన్నారు. దేశ ప్రజల స్వేచ్ఛను అణగదొక్కే కుట్ర బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లను తయారుచేసే నైపుణ్యం కలిగినవి బిజెపి, ఆర్ఎస్ఎస్ అన్నారు. దేశం మొత్తం ఈ దొంగ ఓట్ల ప్రక్రియ జరిగిందని తెలిపారు.

కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో మాజీ సీఎం అని, ఇప్పుడు బీజేపీ స్క్రిప్ట్ చదవాలి కాబట్టి కిరణ్ కుమార్ రెడ్డి అదే చేసాడని జగ్గారెడ్డి ఆరోపించారు. కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి లీడరా, ఎన్నికల కమీషనరా అర్థం కాలేదన్నారు. బిజెపి ప్రముఖ్ ఇచ్చిన చిట్టీ తీసుకుని చదివాడన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ఒక స్క్రిప్టు రీడర్ అని విమర్శించారు. పురంధేశ్వరి ఎన్టీఆర్ కూతురైనా బిజెపి స్క్రిప్టు చదవాల్సిందేనన్నారు.

# దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం తమకు లేదని బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పష్టం చేశారు. అందుకే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపడుతున్నామన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ తెలంగాణలో సైతం జరపాలని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఎంపీ రఘునందన్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. దొంగ ఓట్లు ఎవరు చేశారో విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఈ తప్పు ఎవరు చేసినా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అయితే కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ.. దొంగ ఓట్లు ఉన్నాయంటారని.. కానీ ఆయనే ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మరి వాటిని ఎలా ఏరిపారేయాలో రాహుల్ గాంధీనే చెప్పాలని వ్యంగ్యంగా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి రఘునందన్ రావు సూచించారు.

ఇక ఓట్ల చోరీపై బాధ్యత ఉన్న నేతలు సైతం కనీస బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ ఎందుకు అవసరమనే అంశంపై ఒక చిన్న ఉదాహరణ చెబుతానన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పటాన్‌చెరువులోని ఐలాపూర్‌లో ఒక చిన్న పొరపాటు జరిగిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల కంటే ముందు.. ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారని.. ఆ క్రమంలో ఐలాపూర్‌లో 700లకు పైగా దొంగ ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. దీనిపై అప్పుడే జిల్లా ఎలక్ట్రారల్ ఆఫీసర్‌కు ఫిర్యాదు సైతం చేశామన్నారు.

అనంతరం ఆ గ్రామ మాజీ సర్పంచ్‌తో జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేయించామన్నారు. కానీ ఎటువంటి యాక్షన్ మాత్రం తీసుకోలేదని పెదవి విరిచారు. ఆ తర్వాత ఎమ్మార్వోకి సైతం ఫిర్యాదు చేశామని వివరించారు. ఆయన కూడా చర్యలు తీసుకోకపోవడంతో.. అప్పటి ఎన్నికల సంఘం సీఈవో వికాస్ రాజ్‌కు ఫిర్యాదు చేశామని వివరించారు. శ్మశానానికి, స్కూల్‌కి సైతం డోర్ నెంబర్ కేటాయించారన్నారు. ఇప్పుడు పోలింగ్ స్టేషన్ల నెంబర్ల మార్చి.. రెండు ఉన్న పోలింగ్ స్టేషన్లను నాలుగుకు పెంచారని చెప్పారు. అధికారులు ఎవరైనా ఒక్క సారి ఐలాపూర్‌కి రండి.. అక్కడి పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని తెలిపారు.

ఓటర్ల జాబితాను ఒక సారి పరిశీలించి.. రివిజన్ చేయాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని.. ఇక్కడ ఓటరు లిస్ట్‌ను ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమగ్ర సవరణ చేస్తుందని వివరించారు.

ఒక్క చిన్న గ్రామంలోనే ఇంత జరిగితే దేశంలో ఇంకెన్ని దొంగ ఓట్లు ఉంటాయంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. 2024 పార్లమెంట్

# ఆగస్టు 15 నాడు మాంసం తింటే ఏమవుతుంది: అసదుద్దీన్ ఒవైసీ

(మొదటి పేజీ తరువాయి)

'ఎక్స్' లో పలు మున్సిపల్ కార్పొరేషన్లు జారీ చేసిన ఉత్తర్వులను విమర్శించారు. మాంసం తినడానికి, స్వాతంత్ర దినోత్సవానికి మధ్య సంబంధం ఏమిటని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. ఒవైసీ తన పోస్టులో ఇలా రాసుకొచ్చారు. "దేశంలోని అనేక మున్సిపల్ కార్పొరేషన్లు ఆగస్టు 15నాడు మాంసం దుకాణాలను, కబేళాలను మూసివేయాలని ఆదేశించాయి. దురదృష్టవశాత్తు గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ GHMC కూడా అదే విధంగా ఉత్తర్వును జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 99 శాతం మంది మాంసం తింటారు. ఈ విధంగా మాంసం నిషేధించడం ప్రజల స్వేచ్ఛ, జీవనోపాధి, గోప్యత, సంస్కృతి, మతం హక్కులను ఉల్లంఘించడమే" అని అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు.

**మాంసం దుకాణాలను మూసివేయాలని ఉత్తర్వులు**

స్వాతంత్ర దినోత్సవం, జన్మాష్టమి సందర్భంగా మాంసం దుకాణాలను మూసివేయాలని GHMC ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. మున్సిపల్ కార్పొరేషన్ GHMC చట్టం, 1955లోని సెక్షన్ 533 (B) కింద ఈ ఉత్తర్వును జీహెచ్ఎంసీ జారీ చేసింది. GHMC కమిషనర్ ఈ ఉత్తర్వులను హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లకు పంపారు.

**అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో ఆదేశాలు**

దేశవ్యాప్తంగా పలు మున్సిపల్ కార్పొరేషన్లు ఆగస్టు 15న జంతు వధ చేయకుండా చికెన్, మటన్ మాంసం దుకాణాలు, కళేళాలు మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేయడంపై వివాదం నెలకొంది. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ సైతం అదే నిర్ణయం తీసుకుంది. GHMC లోని పశువైద్య అధికారులు, సహాయక డైరెక్టర్లు (పశువైద్య), డిప్యూటీ డైరెక్టర్లు (పశువైద్య), పశువైద్య విభాగాలకు ఈ ఆదేశాన్ని ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. దీనితో పాటు, GHMCకి చెందిన అన్ని జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్లు, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్.. పశువైద్య, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్లకు కూడా ఆదేశాలు జారీ చేశారు.

# కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల పదవులు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

పదవులకు కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను నామినేట్ చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం తదుపరి నిర్ణయాన్ని కూడా ధర్మాసనం రద్దు చేసింది. అయితే హైకోర్టు ఉత్తర్వులను శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా తమ నియామకం కోసం గవర్నర్‌కు హైకోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడాన్ని సవాలు చేశారు. గవర్నర్ కోటా కింద తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని, గవర్నర్‌ను ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాల కేసులో సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది.

అయితే గతేడాది ఆగస్టులో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదంతో కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే కోర్టు మధ్యంతర ఉత్తర్వులు అమలులో ఉన్నప్పుడు కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని సుప్రీం ధర్మాసనం తాజాగా తప్పుబట్టింది. ఇందుకు సంబందించి తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. అయితే కోర్టు ఆర్డర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది.

# తెలంగాణాను కాదని ఏపీకి ప్రాజెక్టా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదనకూ కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. అయితే కేంద్రం నిర్ణయంపై తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని ట్వీట్ చేశారు. సెమీకండక్టర్ రంగంలో ప్రపంచ స్థాయి అధునాతన వ్యవస్థ, ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపించిందని అన్నారు. అన్ని రకాల అనుమతులు, మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నా.. తెలంగాణను కాదని కనీసం ఒక్క ఎకరం భూమి కూడా కేటాయించని ఆంధ్రప్రదేశ్‌కు ఈ ప్రాజెక్టును కేటాయించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

తెలంగాణలో సెమీకండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్ కోసం హైదరాబాద్ శివారు మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కేటాయించిందన్నారు. అన్ని రకాల సబ్సిడీలను, అనుమతులను రికార్డు సమయంలో పూర్తి చేసిందన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన పెట్టుబడికి సంస్థ సిద్ధంగా ఉందని.. ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ISM) నుంచి అనుమతి కోసం మాత్రమే తెలంగాణ ప్రభుత్వం ఎదురుచూస్తోందన్నారు. తెలంగాణలో సిద్ధంగా ఉన్న భూమి, అనుమతులు, పెట్టుబడిదారుల హామీలు, స్పష్టమైన అమలు ప్రణాళిక ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మ్నొండిచేయి చూపిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక పరిపాలనా లోపం కాదని..తెలంగాణ పట్ల కావాలని చూపిస్తున్న సవతి తల్లి ప్రేమ అని ఆయన ఆరోపించారు. సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల హామీలు, స్పష్టమైన ప్రణాళిక ఉన్న ఒక రాష్ట్రాన్ని పక్కన పెట్టి.. కేవలం కాగితాలపై ఉన్న ఒక ప్రతిపాదనకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదని శ్రీధర్ బాబు అన్నారు.

# బీరు తాగడంలో తెలంగాణ దేశంలోనే నెం. 1

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మద్యం వినియోగంలో దేశంలోనే తొలి స్థానంలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. బీరు తాగడంలో రూరల్ తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. ఇక సిగరెట్లు తాగే విషయంలో 5వ స్థానంలో ఉందని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ(NIPFP) సంస్థ చేసిన అధ్యయనంలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఈ సమాచారాన్ని NIPFP సంస్థ తాజాగా రిలీజ్ చేసింది. ఈ నివేదిక ప్రకారం తెలంగాణలోని గ్రామాల్లో ఒక వ్యక్తి సగటున బీరు, విదేశీ మద్యం కోసం రూ.3,061 ఖర్చు చేస్తున్నట్లు సర్వే పేర్కొంది. అలాగే మత్తు పదార్థాల వినియోగంలోనూ తెలంగాణ దేశంలోనే టాప్ స్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది.

నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ(NIPFP) సంస్థ కీలక విషయాలను వెల్లడించింది. మద్యం వాడకంలో దేశంలోనే తెలంగాణ నెం.1 స్థానంలో ఉన్నట్లు స్పష్టం చేసింది. ముఖ్యంగా బీరు తాగడంలో రూరల్ తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని నివేదికలో తేలిందని పేర్కొంది. ఈ మేరకు 2011-12 నుంచి 2022-23 సంవత్సరాలకు సంబంధించిన వివరాలను రిలీజ్ చేసింది. రాష్ట్రంలోని గ్రామాల్లో ఒక వ్యక్తి సగటున బీరు, విదేశీ మద్యం కోసం రూ.3,061 ఖర్చు చేస్తున్నట్లు తేలింది. ఇది దేశ సగటు రూ.486 తో పోలిస్తే ఆరు రెట్లు అధికం అని స్పష్టం చేసింది. అలాగే తెలంగాణలో మద్యం ఖర్చు 2014-15లో రూ.745 ఉండగా అది కాస్తా 2022-23లో రూ.1,623కు పెరిగినట్లు తెలిపింది.

## ఝాన్సీ రెడ్డిని కలిసిన నూతన మసీదు కమిటీ సభ్యులు



**తొర్రూరు, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని తొర్రూర్ జమా మసీద్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పుష్ప పుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, కోశాధికారి గౌస్ మొహినుద్దీన్, కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని,తొర్రూరులోని ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముస్లింల అభ్యున్నతికి తమ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు మహమ్మద్ మౌలానా పాషా, యం డి షబ్బీర్ అలీ, ఎండి యాకూబ్ పాషా, ఎస్ డి చాంద్ పాషా,ఎండీ యాకుబ్,ఎండి ఎజాస్, ఎండి గని,మహమ్మద్ ఇస్లాం, గుంశావలి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జన వికాస ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



**తొర్రూర్, విశాలభారతి:** పర్యావరణ పరిరక్షణ కోసం జన వికాస ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సుమారు 28 గ్రామాలలో పండ్ల మొక్కలను పంపిణీ చేశారు.ఆయా గ్రామాలలో పూనాస, మామిడి, బనగానపల్లి, కొబ్బరి, నిమ్మ, వాటర్ ఆపిల్ లాంటి సుమారు 1500 మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ ఎం. రమా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన గాలి మంచి వాతావరణం పొంద వచ్చని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. గ్రామాలలో ఆరోగ్య సంరక్షణ ఉండాలంటే మనం మొక్కలు నాటి చూపించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా మన బాల థెరిసా జింగ్రాష ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంతో తాము పాల్గొనే అదృష్టం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్స్ జె. శైలజ,ఎం.శోభ రాణి,ఎం. సరిత, లీడర్స్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



**చౌటుప్పల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కొందరు నకిలీ గాంధీలు వేషం వేసుకొని దేశాన్ని అస్థిరపరచాలని చాలామంది చూస్తున్నారు. వారందరికీ బుద్ధి వచ్చే విధంగా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్క యువకులు విద్యార్థులు తమ ఇండ్లపై తివర్ణ పథకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటి వారికి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గోని శంకర్,మొగుడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ మున్సిపల్ అధ్యక్షురాలు,కడారి కల్పన మండల అధ్యక్షులు,కైరం కొండ అశోక్,బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,గుజ్జల సురేందర్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,బత్తుల జంగయ్య,చినుకాని మల్లేశం,ఉప్పు బుచ్చమయ్య, రెక్కల సుధాకర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,పూల శ్రీధర్ బాబు,ఆల చిరంజీవి,అంతటి నరేష్,పందుల శరత్,సంతోష్ పవన్,,శివ,కార్తీక్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ ని పరామర్శించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** మన్సూరాబాద్ డివిజన్ పరిధి లో ఉన్నటువంటి ఆర్.టి.సి సూపర్వైజర్స్ కాలనీ మాజీ అధ్యక్షులు వెంకటేష్ కి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో గాయాలయ్యాయి, హయత్నగర్ సన్రైజర్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెల్సిన వెంటనే ఎల్.బి.నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొని వేలాగ, వారితో కలిసి బుధవారం హాస్పిటల్ లో పరామర్శించి, వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటాము అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



**చౌటుప్పల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కొందరు నకిలీ గాంధీలు వేషం వేసుకొని దేశాన్ని అస్థిరపరచాలని చాలామంది చూస్తున్నారు. వారందరికీ బుద్ధి వచ్చే విధంగా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్క యువకులు విద్యార్థులు తమ ఇండ్లపై తివర్ణ పథకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటి వారికి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గోని శంకర్,మొగుడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ మున్సిపల్ అధ్యక్షురాలు,కడారి కల్పన మండల అధ్యక్షులు,కైరం కొండ అశోక్,బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,గుజ్జల సురేందర్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,బత్తుల జంగయ్య,చినుకాని మల్లేశం,ఉప్పు బుచ్చమయ్య, రెక్కల సుధాకర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,పూల శ్రీధర్ బాబు,ఆల చిరంజీవి,అంతటి నరేష్,పందుల శరత్,సంతోష్ పవన్,,శివ,కార్తీక్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బార్ల మోహన్ రెడ్డి 13వ వర్ధంతి



**ఆర్మూర్ , విశాలభారతి:** జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దివంగత నేత బార్ల మోహన్ రెడ్డి 13వ వర్ధంతిని డొంకేశ్వర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ మాట్లాడుతూ బార్ల మోహన్ రెడ్డి లేని లోటు తీరనిదని అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశెరం భూమేష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ భీమ్ నాయక్, సుంకరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బానోత్ సుమన్, వంశీ ,ముఖేష్, చింటూ, శ్రీధర్, శివశంకర్, రాము ,కిషోర్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఉప్పల్ ఎమ్మెల్యే



**కాప్రా, విశాలభారతి:** ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్షిప్ లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి కుమార స్వామి,మనెమ్మ , బేతాళ బాలరాజు , మురళి పంతులు రహీం , యకయ్య, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన ఇళ్లు కూల్చివేత



**రాజేంద్రనగర్, విశాలభారతి:** శిథిలావస్థకు చేరిన ఇళ్లను కూల్చివేసినట్లు నార్సింగి మున్సిపల్ అధికారులు తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం వట్టినాగులపల్లి, మంచిరేవుల గ్రామంలో శిలావస్థకు చేరిన రెండు ఇళ్ళను కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలావస్థకు చేరిన, పాడుబడిన ఇళ్లల్లో ఎవరు ఉండొద్దని కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి సూచించారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.



# నడిరోడ్డుపై భారీ గుంతలు పూడ్చాలి

**రాజేంద్రనగర్, విశాలభారతి:** బండ్లగూడ పరిధిలో సన్ సిటీ మెయిన్ రోడ్డు మీద మరియు సన్ సిటీ బస్ స్టాప్ దగ్గర గత రెండు నెలల నుంచి రోడ్డుమీద మురుగునీరు పారుతున్న పట్టించుకోక పోవడంతో పోవడంపై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు స్థానికులు ప్రజలు కంప్లైంట్ చేసిన పెడచెవిన పెట్టి చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. మురుగునీరు రోడ్డు మీదకు రావడంతో వాటి నుంచి వెళ్లే వాహనదారులకు కానీ బాటసారులకు కాని దుర్వాసన రావడంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తుంది కానీ అధికారులకు మాత్రం పట్టిపట్టనట్టుగా వ్యవరిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

అసలే వర్షాకాలం వర్షాలు జోరుగా కురుస్తున్నాయి మురుగునీరు బయటకు వస్తుంది దీనివలన ఈగలు దోమలు చేరి రోగాల బారిన పడతారని అధికారులు ఒక్కసారి శ్రద్ధ చూయించి మురుగునీరు బయటికి రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# రాజధాని బ్యాంకు 10వ శాఖని ప్రారంభించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ నందు రాజధాని బ్యాంకు శాఖను బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. రాజధాని బ్యాంకు చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ టి. సుధీర్ రెడ్డి లతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్యాంకు ఉన్నతాధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు వివిధ బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. మా బ్యాంకు అనతి కాలంలోనే దినదినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు 10వ శాఖను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఖాతాదారుల విశ్వసనీయతను మేము ఎప్పుడూ కోల్పోమని.. ఖాతాదారుల విశ్వాసమే మాకు శ్రీరామరక్ష అని అన్నారు. బ్రాంచ్ ప్రారంభించిన మొదటి రోజే పదుల సంఖ్యలో కొత్త ఖాతాలు ఓపెన్ చేయడం.. 50 లక్షల పైచిలుకు ఫిక్స్ డిపాజిట్లుగా రావటం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వి.రవికాంత్ రెడ్డి, రామ్ రెడ్డి, భారతి, నిర్మల దేవి, శ్రీరాములు, విజయ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# యాచారంలో తిరంగా ర్యాలీ

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** దేశ త్రివిధ దళాల సేవా గొప్పదనాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా చాటి చెప్పడం దేశానికి గర్వకారణమని యాచారం బీజేపీ మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు బుధవారం యాచారంలో పాఠశాల విద్యార్థులతో తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ.. హైదరాబాద్ కేంద్రంగా రెచ్చిపోతున్న ఉగ్రవాదులకు ముగింపు పలకాలని ఆయన వ్యాఖ్యానించారు. జాతీయ సమైక్యత%-%సమగ్రత స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరిగే బీరప్ప,పగడాల శ్రీశైలం తాండ్ర రవీందర్ , గోగికర్ రమేష్ , పుప్పాల శాంతి కుమార్ , రాయకంటి విజయ్ కుమార్ , పల్లపు నరేష్ , వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రహదారి పనులను పరిశీలించిన ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేష్ రెడ్డి

**ఉప్పల్, విశాలభారతి:** ఉప్పల్ లో రోడ్డు తిప్పల్ తీరనుంది. ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని రోడ్డు సమస్యకు చెక్ పడనుంది. రోడ్డు నిర్మాణం, గుంతల పూడ్చివేత పనుల ప్రారంభంతో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. దీనికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతోనే సాధ్యమైంది. ఈ సమస్యను సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయించడంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ కృషి ఫలితంగానే సాధ్యమైంది.పనులు పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లో ప్రధాన రహదారిపై చేపట్టిన పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం అర్ధరాత్రినే రహదారి నిర్మాణం, మరమ్మతు పనులు ప్రారంభం అయ్యాయి. సంబంధిత విభాగాల అధికారులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి పనులను పరిశీలించారు.

# కీసరలో మెడికల్ షాప్స్‌ను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్







- ఒక్కసారిగా కీసరలో మెడికల్ షాప్స్ అన్ని మూసివేశారు
- నాణ్యత ప్రమాణాలు లేని మెడికల్ షాప్స్ నడుపుతున్న యాజమాన్యాలు
- ఇప్పటికైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి కోరుతున్న ప్రజలు

**కీసర, విశాలభారతి:** బుధవారం కీసరలో ఒక్కసారిగా మెడికల్ షాప్స్ అన్ని ముసి వేయడం జరిగింది.ఓ పక్క సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో ఒక్కసారిగా మెడికల్ షాప్స్ అన్ని ముసి వేయడంతో కంగు తిన్న కీసర ప్రజలు.వివరాల్లోకి వెళ్తే అసలు విషయం బయటపడింది. ఉదయం నుండి కీసర మండల పరిసర ప్రాంతాలతో పాటు కీసర హెడ్ క్వాటర్ లో మెడికల్ షాప్స్ పై డ్రగ్ ఇన్స్పెక్టర్ తనికీలు నిర్వహించారు అని తెలిసింది.అయితే కీసరలో ఏ ఒక్క మెడికల్ షాప్ కూడా నిబంధనలకు విరుద్ధంగానే ఉన్నాయి అని అర్థమవుతుంది అని చెప్పవచ్చు.కాబట్టి ఉన్నత అధికారులు పక్కా తనికి చేసి ప్రమాణాలకు అనుగుణంగా ఉండే మెడికల్ షాప్స్ ప్రజలకు అందుబాటులో ఉంచాలి అని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాలో డ్రగ్ ఇన్స్పెక్టర్ కు అన్ని తెలిసే ఈ తతంగం నడుస్తుందా అని అనుమానం వ్యక్తం చేస్తున్న ప్రజలు.డ్రగ్ ఇన్స్పెక్టర్ వస్తె మెడికల్ షాప్స్ అన్ని మూసివేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి కావున జిల్లా కలెక్టర్ ఇప్పటికైన ఒక్కసారి మెడికల్ షాప్స్ పై నిఘా పెట్టాలి అని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- కీసర తహసీల్దార్
- లోతట్టు ప్రాంతాలలను పరిశీలించిన అధికారులు

**కీసర, విశాలభారతి:** రాష్ట్రంలో వరుసుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ బుధవారం నాగారం మున్సిపాలిటీ కమిషనర్,ట్రాఫిక్ సి ఐలతో కలిసి నాగారం మున్సిపాలిటీలో పర్యటించారు. అనంతరం ఎగువ ప్రాంతమైన దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని కోమటి కుంట,నాగారం మున్సిపాలిటీలోని లోతట్టు ప్రాంతాలను రెవెన్యూ అధికారులు,మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ప్రజలు ఎవరూ అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు వర్షాల కారణంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే నాగారం మున్సిపాలిటటీలో కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించాలని తెలిపారు. అవసరమైతే తప్ప అనవసరంగా బయటకు రావద్దని,బయటకు వస్తే తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.వర్షాల కారణంగా ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగిన సహాయక చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, ధమ్మయిగూడ మున్సిపల్ కమిషన్ వెంకట్ రెడ్డి,సీఐ ఆంజనేయులు, ట్రాఫిక్ సి ఐ,ఆర్ ఐ విశ్వనాథ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే



**ఆర్మూర్, విశాలభారతి:** నందిపేట్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాలిటెక్ని క్ కళాశాలను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో ఉన్న వసతుల గురించి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధ్యాపకుల హాజరు పట్టికను చూశారు. అందుతున్న బోధన గురించి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట బిజెపి మండల అధ్యక్షులు పటేల్ రాజు, నాగ సురేష్, పెయింటర్ రాజు, నవీన్, రవి కళాశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

# పిడుగుపాటుకు గురై మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శ

- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్
- ఎస్సీ కాలనీ విద్యుత్ విద్యుత్తు లైను మార్చుటకు ఎమ్మెల్యే ఆదేశం

**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకట్రావు బుధవారం వాజేడు మండలంలో పర్యటించారు మండల పరిధిలోని పేరూరు చండ్రు పట్ల, టేకులగూడెం, గ్రామాలలో పర్యటించిన ఆయన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పేరూరు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు అక్కడి కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ నాయకులు నల్లగాసి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి చాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. పేరూరు గ్రామంలో ఇటీవల కాలంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన తోటపల్లి వేణు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబంతో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు అదేవిధంగా ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్లపై ఉన్న విద్యుత్తు లైన్ ను తొలగించడానికి తమ వంతు కృషి చేస్తానని అందుకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్కు నివేదిక పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. తదనంతరం పేరూరు ఆశ్రమ పాఠశాలలో గోడే నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తదానంతరం చందుపట్ల పాఠశాలలో విద్యార్థుల కోసం బెంచి బాలలను ప్రారంభించారు. తధానంతరం వాజేడు మండల పరిధిలోని టేకులగూడెం రేగుమాక బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
14.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## హెల్త్ క్యాంపు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



**కాప్రా, విశాలభారతి:** ప్రజలందరూ హెల్త్ క్యాంపు నీ సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని సిఐఎ హాల్ ఫేసే 2 లో జరిగిన మల్టీ స్పెషాలిటీ మెగా హెల్త్ క్యాంపు నీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. హెల్త్ క్యాంపు నీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి , అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, చైర్మెన్ గోవింద్ రెడ్డి, హరీష్ రెడ్డి జినియ హాస్పిటల్ యాజమాన్యం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశలవారీగా కాలనీలో సమస్యలన్ని పరిష్కరిస్తాం



**హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్లోని మహేశ్వరీ నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీలో పర్యటించి కాలనీలోని సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా కాలనీవాసులు మహేశ్వరి నగర్ కాలనీలో విద్యుత్ దీపాలు, త్రి ఫేస్ కరెంట్, విధి కుక్కలు, దోమల బెరద,మంచి నిట్టి సమస్య ముఖ్యంగా పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం పూర్తయిన చోట సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ కి విజ్ఞప్తి చేసారు. కార్పొరేటర్ స్పందించి జీహెచ్ యంసి వ్యవస్థ లో నిధుల కొరత వల్ల అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరుగుతుందని, పటిష్టమైన ప్రణాళికతో దశలవారీగా కాలనీలోని సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందని వారు కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడ్డ మహేశ్వరి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను వారు శాలుతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చేన్నగోని శంకర్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు యాదయ్య గౌడ్, కిషోర్, కుమారస్వామి, ఆంజనేయులు, ఈశ్వర్, నరేంద్ర నేత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**తిరుమలగిరి, విశాలభారతి:** తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో వర్షపు నీరు ప్రభావిత ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ తొర్రూరు వారి సహకారంతో 39 కుటుంబాలకు వారానికి సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తొర్రూర్ అధ్యక్షులు రాంనర్సయ్య, కోశాధికారి శ్రీనివాస్, తిరుమలగిరి తహశిల్దార్ బి.హరి ప్రసాద్, నాయబ్ తహశిల్దార్ జాన్ మహమ్మద్, ఆర్ ఐ జార్జి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాకుబ్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అవసరార్థుల కోసం లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని లయన్స్ క్లబ్ తొర్రూర్ అధ్యక్షులు రాంనర్సయ్య తెలియజేశారు. భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న మమ్మల్ని సంప్రదించమని వారు తెలియజేశారు.

# భారీ వర్షాలపై నిత్యవసర సమావేశం



**బోడుప్పల్, విశాలభారతి:** రాబోయే 72 గంటలలో భారీ వర్ష సూచన మరియు హెచ్చరిక తో ఈ రోజు బోడుప్పల్ కమీషనర్ శ్రీమతి ఎ. శైలజా ఆధ్వర్యములో మధ్యాహ్నం 12:00 లకు సంబంధిత అధికారులు పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్,హెల్త్, హైడ్రా అధికారులతో ప్రత్యేక అత్యవసర సమావేశం మునిసిపల్ మీటింగ్ హాల్ యందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమములో నీటి ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడం, ప్రమాద ప్రాంతాల గుర్తింపు, రక్షణ బృందాల సిద్ధం వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. అదే విధంగా కార్యాలయములో ఎమర్జెన్సీ అత్యవసర ముగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనైనది. కంట్రోల్ రూమ్ నెంబర్ : 040-27215959 ను సంప్రదించగలరని కోరనైనది. ఇట్టి సమావేశములో రెవెన్యూ శాఖ నుండి మేడిపల్లి మండలం తహసీల్దార్ హసీనా , పోలీస్ శాఖ నుండి ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి , ఇరిగేషన్ శాఖ నుండి అసిస్టెంట్ ఇంజనీర్ పరమేష్ , హెల్త్ డిపార్ట్మెంట్ నుండి బోడుప్పల్ మెడికల్ ఆఫీసర్ ప్రణీత్ , హైడ్రా అధికారులు, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామ్ సుందర్ రావు , మునిసిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్స్, వార్డ్ సూపెరవైసర్స్ పాల్గొన్నారు.

# సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం




**ఉప్పల్, విశాలభారతి:** సిపిఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ప్రచురణార్థం దొంగ నోట్లు ఓట్లతోనే బీజేపీకి అధికారం సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభం జీ. దామోదర్ రెడ్డి,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కుత్బుల్లాపూర్, షాపూర్ నగర్ మహారాజా ఫంక్షన్ లో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 19 నుంచి 22 తేదీ వరకు నాలుగు రోజులు పాటు ఘనంగా జరగనున్నాయని, మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని సీపీఐ కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ నుండి ప్రచార రథాన్ని జెండా ఊపి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజుల పాటు తిరగనున్న ప్రచార రథం మొదటి రోజు ఉప్పల్ నియోజకవర్గంలోని ఈసీఐఎల్, కుషాయిగూడ,చర్లపల్లి, ఏఎస్ రావు నగర్, హెచ్ బీ కాలనీ, అశోక్ నగర్, మల్లాపూర్, నాచారం,హబ్సిగూడ, ఉప్పల్, రామంతపూర్, చిలుకానగర్ ప్రాంతాల్లోని అన్ని కాలనీలలో ప్రచారం సాగుతోందన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవస్థలన్నింటినీ గుప్పెట్లో పెట్టుకొని మోదీ సర్కారు పాలన సాగిస్తోందని వారు విమర్శించారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా దొంగ ఓట్లు... దొంగ నోట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటుందని మండిపడ్డారు. 140 కోట్ల జనాభా గల భారతదేశంలో వేలాది కులాలు, మతాలు, భాషలు ఉన్నాయని, కానీ మతోన్మాదులు మాత్రం హిందుత్వాన్ని పాటించాలని ప్రజలను బెదిరిస్తున్నారన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ అజెండా పాలన సాగుతోందని నిందించారు. ఎన్నికల కమిషన్ను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని. ప్రతిపక్ష పార్టీల ఓట్లు తొలగిస్తోందన్నారు. బీజేపీకి తొత్తుగా వ్యవహరించడం ఈసీకి అలవాటుగా మారిందని ఆరోపించారు.

కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, సాయిలు, కిరణ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నేతలు మహేష్, సుధీర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు.. ప్రజలు అప్రమత్తం ఉండాలి




**హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** రానున్న రెండు రోజులు భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించారు. కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హయత్ నగర్ సీఐ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని అలాగే శిథిలావస్థలో వున్న భవనాలు, ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సీఐ నాగరాజు గౌడ్ సూచించారు. భారీ వర్షాల కారణంగా పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరం ఉంటేనే బయటకు రావాలి, వెదర్ అప్డేట్స్ ఫాలో అవుతూ పనులు షెడ్యూల్ చేసుకోవాలని, వర్షంలో వాహనం పై ప్రయాణించే వారు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని వాహనదారులు నిదానంగా డ్రైవింగ్ చేయాల్సివుంటుందని, అలాగే భారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని, ముఖ్యముగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని, విద్యుత్ స్థంబాల దగ్గర ల్లో నిలబడటం, తాకడం చేయద్దని ఇన్స్పెక్టర్ ప్రజలకు సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ ప్రజలను అప్రమత్తం చేశారు. ఏదైనా అత్యవసర సహాయం



## హర్ ఘర్ తీరంగా ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా రంగా రెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో నాగోల్ నుండి వనస్థలిపురం కాంప్లెక్స్ వరకు నిర్వహించినహర్ ఘర్ తీరంగా ర్యాలీ కార్యక్రమం లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఈ యొక్క కార్యక్రమం నిర్వహిస్తుందని. ఎందరో మహనీయుల పోరాటం వలన మనకు స్వాతంత్రం వచ్చిందని , అందుకే మనం ఈరోజు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాము,అలాగే మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గతం లో తీసుకున్న ఒక గొప్ప నిర్ణయం "హర్ ఘర్ తీరంగా" ప్రతి ఇంటిపైన జెండా ఎగరాలి అనే నినాదం తీసుకొచ్చారు. కాబట్టి మనమందరము మన యొక్క ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి మన యొక్క దేశభక్తిని చాటి చెప్పవలసిన బాధ్యత మన పైన ఉందని కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎల్. బి. నగర్ నియోజకవర్గ బీజేపీ కార్పొరేటర్లు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు , మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జామా మజీద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక చెల్లదు

**తొర్రూర్, విశాలభారతి:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మజీద్ లో మాజీ అధ్యక్షులు అబ్దుల్ అలీమ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని బుధవారం ముస్లిం సోదరులు తొర్రూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మజీద్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మజీద్ అధ్యక్షులుగా ఓట్ల ద్వారా ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుందని, కానీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ అలీమ్ పదవి కాలం ముగిసి మూడు సంవత్సరాలు అయినా కూడా కాలయాపన చేస్తూ ఎలక్షన్లు జరగకుండా ఆపుతున్నారని అన్నారు. ముస్లిం సోదరులు అందరం కలిసి ప్రజావాణిలో పలుమార్లు దరఖాస్తు చేసుకున్నామని, ఇప్పుడు మాజీ అధ్యక్షులు తనకు తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని తొర్రూరు ముస్లిం సోదరులు ఆరోపిస్తున్నారు. ఈ ఏకగ్రీవ కమిటీ అనే వార్త ఆవాస్తవమని, స్థానికులు నమ్మవద్దని అన్నారు. ఈ సమావేశంలో ముస్లిం సోదరులు మాజీ సదర్ కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మహమ్మద్ సాబీర్, సయ్యద్ అంజుమ్, అబ్దుల్ రహమాన్, యాకూబ్ పాషా, చాంద్ పాషా, సుభాని, కాజా, సమీర్, వహీద్, అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండాలను పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

**పిల్లి శ్రీనివాస్ యాదవ్**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** ఘర్ ఘర్ తిరంగా జండా కార్యక్రమంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు చెట్టుపల్లి అంబేద్కర్, భద్రయ్య, వెంకట రాములు, మురళి, నరసింహ, సమ్మన్నలతో పాటు స్థానికులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశభక్తిని, ఐక్యతను చాటిచెప్పే గొప్ప ప్రయత్నంగా నిలుస్తుంది అని అన్నారు.



## చెరువులను కబ్జాదారుల నుంచి రక్షించాలి

- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ
- తహసిల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం లోని బైరాన్ ఖాన్ చెరువు, జాఫర్ గూడ చెరువులను కబ్జాదారుల నుంచి రక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ... ఇనాంగూడ రెవిన్యూ లోని బైరాన్ ఖాన్, చెరువు విజయవాడ జాతి హైవేకు ఆనుకొని ఉన్న చెరువు ఎప్పుడు నీళ్లతో నిండుకుండ లాగా తునిఖీసలాడుతూ ఉంటుంది, ఈ చెరువు ఎఫ్ టి ఎల్ బప్పర్ జోన్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, కొంతమంది రాజకీయ నాయకులు, కబ్జాలు చేసి ఇండ్లును, ఫామ్ హౌస్లను, హైవే రోడ్డుకు, వే బ్రిడ్జ ఎఫ్ టి ఎల్ ల్లో భారీగా నిర్మాణాలు చేస్తూ ఇరిగేషన్ అధికారులు చెరువులు కుంటలు కబ్జాల గురి అవుతున్న, పట్టించుకోవడం లేదని, మండలంలో చాలా చెరువులు కుంటలు వాగులు కబ్జాలకు గురవుతున్నాయి, వెంటనే అధికారులు స్పందించి ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి వారిపైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. జాఫర్ కూడా చెరువులోనోవా ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం పూర్తిగా చెరువు ఎఫ్ టి ఎల్ లోనే భారీగా అక్రమ నిర్మాణాలు చేశారు, కాలేజీ కాంపౌండ్ వాల్ నిర్మించి, ఎఫ్ టి ఎల్ లో ఉంది కాబట్టి తీసేయమని ఇరిగేషన్ అధికారులను అన్నందుకు కాలేజీ యాజమాన్యం బెదిరిస్తు అధికారుల మీదనే కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురి చేసే పద్ధతి కాలేజీ యజమాన్యం చేస్తున్న పై అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు, ఇరిగేషన్ అధికారులు, కొద్దిగా కూలగొట్టినట్టు చేసి, యాజమాన్యం పైన కేసు పెట్టామని చేతులు దులుపుకుంటున్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు , వరకాల ముత్యాలు ,గుండె శివకుమార్, చిత్ర శివ, సూర్య పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.